ప్రజాశక్తి
శుక్రవారం 02 ఆగస్టు 2024
5
కర్నూలు

ఎన్నికల్లో గెలుపొందిన కార్పొరేటర్లు

సిద్ధేశ్వరం వద్ద రిజర్వాయర్

- శ్రీశైలాన్ని దివ్య క్షేత్రంగా మారుస్తాం - రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం - ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి - శ్రీశైలం/శ్రీశైలం ప్రాజెక్ట్

సిద్ధేశ్వరం వద్ద రిజర్వాయర్ నిర్మాణం చేపట్టేదుకు ప్రయత్నం చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గురువారం శ్రీశైలంలో ఆయన పర్యటించారు. ముందుగా రత్నగర్భ గణపతిని దర్శించుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అనంతరం శ్రీశైల మల్లికార్జున స్వామిని, శ్రీభ్రమరాంబ అమ్మవారిని దర్శించుకుని అర్చన కార్యక్రమంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేసి ముఖ్యమంత్రికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం బయట ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దాదాపు రూ.12 కోట్ల ఖర్చుతో స్వామి, అమ్మవార్లకు బహుకరించిన బంగారు రథాన్ని ముఖ్యమంత్రి పరిశీలించారు. అనంతరం నీలం సంజీవరెడ్డి సాగర్ (శ్రీశైలం) ప్రాజెక్టు వద్దకు చేరుకుని రాయలసీమ నీటిపారుదలకు సంబంధించిన అన్ని ప్రాజెక్టుల ముఖచిత్ర మ్యాప్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీశైలం డ్యాం ఎస్‌ఇ శ్రీరామచంద్ర మూర్తి సాగునీటి ప్రాజెక్టుల వివరాలను సిఎంకు నివేదించారు. కృష్ణానదికి జలహారతి ఇచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృష్ణమ్మకు చీర, సారె నీటిలో వదిలి వాయనం సమర్పించారు. అనంతరం సున్నిపెంటలో నీటి వినియోగదారుల సంఘం ప్రతినిధులతో చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడారు. ఐకాన్ బ్యారేజీ కాకుండా రిజర్వాయర్ నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. శ్రీశైలాన్ని దివ్య క్షేత్రంగా మారుస్తానని, అభివృద్ధికి సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ సంపద సృష్టించి లాభాలు పెంచి లాభాలను పేదలకు పంచుతానని చెప్పారు. రాష్ట్రంలో పేదరికం లేని సమాజాన్ని సృష్టించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. అన్ని మంచి రోజులు వచ్చాయని, స్వామి, అమ్మవార్ల దర్శనం చేసుకొని మంచి సంకల్పంతో మీ ముందుకొచ్చానని తెలిపారు. 20 ఏళ్ల కంటే ముందు శ్రీశైలం జలాశయానికి జులై మాసంలో వరద నీరు వచ్చి చేరిందని, మళ్లీ 20 ఏళ్ల తర్వాత వరద నీరు వచ్చిందని చెప్పారు. కృష్ణా జలాలను తెలుగు ప్రజలు వాడుకునే దానికి కీర్తిశేషులు ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ కృషి చేశారని తెలిపారు. తెలుగు గంగ నుంచి చెన్నైకి నీరు కావాలంటే ముందుగా రాయలసీమకు నీరు ఇచ్చిన తర్వాత చెన్నైకి నీరు ఇస్తానని నాడు ఎన్‌టిఆర్ అన్నట్లు గుర్తు చేశారు. గత ఐదేళ్ల ప్రజలు భయంతో బతికారని, ప్రజలకు స్వేచ్ఛ లేకుండా పోయిందని తెలిపారు. రాయలసీమలో ప్రతి ఎకరాకూ నీరిస్తామని, పండ్ల తోటలను రైతులు పెంచుకోవాలని చెప్పారు. రాయలసీమను రతనాలసీమగా మారుస్తానన్నారు. రాయలసీమకు పరిశ్రమలు, జాతీయ రహదారులు, పౌర విద్యుత్, సోలార్ విద్యుత్, ఎండ, గాలితో విద్యుత్ ఉత్పత్తి చేస్తామన్నారు. నీరుంటే సంపద సృష్టించవచ్చని, నీరు లేకపోతే బతకలేమని తెలిపారు. సామాజిక న్యాయం టిడిపితోనే సాధ్యమని, 1996లో రామచంద్ర కమిషన్ వేసి ఎస్సీ వర్గీకరణ చేశామని చెప్పారు. నేడు సుప్రీంకోర్టులో ఆమోదం తెలిపిందన్నారు. దామాషా ప్రకారం ప్రతి కులానికీ, మతానికీ న్యాయం చేయడం టిడిపి సిద్ధాంతమని తెలిపారు.

మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

రైతులకు నీరందించిన ఘనత టిడిపిదే

- ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

రాయలసీమ రైతులకు మొదటి నుంచి నీరందించిన ఘనత టిడిపిదేనని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రంలో వర్షాలు పడవని గత పాలకులు దుష్ప్రచారం చేశారని చెప్పారు. శ్రీశైలం ఆనకట్ట నిండుకుండలా ఉండి రాయలసీమ రైతుల కళ్లల్లో ఆనందాన్ని నింపుతుందని వివరించారు. అలాగే సుండిపెంట కాలనీకి కూతవేటు దూరంలో కృష్ణమ్మ ఉన్నా పది రోజులకోసారి నీరు వస్తున్నాయని, చాలా రోజుల నుంచి తాగునీటి సమస్య ఉందని తెలిపారు. కాలనీలో గతంలో అర్హులైన పేదలకు 3,500 ఇళ్ల పట్టాలను ఇచ్చామని, అలాగే స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన వైద్యం అందడం లేదని, సిబ్బంది కొరతగా ఉందని, దాని పైన ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. వాటిపై సిఎం సానుకూలంగా స్పందించారు.

రిజర్వాయర్ నిర్మించాలి

- ఎంపీ బైరెడ్డి శబరి

రాయలసీమ రైతులకు నీటి సమస్య తీరాలంటే ఒక రిజర్వాయర్, బ్యారేజీ నిర్మించాలని, జులై మాసంలో ఇంతగా వరద నీరు రావడం ఎంతో శుభసూచికమని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి తెలిపారు. కేంద్రంలో కూడా బడ్జెట్ విషయంలో రాష్ట్రానికి పెద్ద పీట వేసిందని చెప్పారు. రాయలసీమకు ప్రత్యేకంగా రూ.4 వేల కోట్ల నిధులు ఇచ్చారని తెలిపారు. జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎమ్‌డి.ఫరూక్, రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ.జనార్ధన్ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, నంద్యాల కలెక్టర్ రాజకుమారి గణియా, డిఐజి కోయ ప్రవీణ్, ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా, శ్రీశైలం ఇఒ పెద్దిరాజు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుకు జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ సిబ్బంది

మాట్లాడుతున్న శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

హామీలు అమలుచేయాలి

- రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గురుశేఖర్

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రజక వృత్తిదారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి.గురుశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం ఐలమ్మ కార్యాలయంలో ఏపి రజక వృత్తిదారుల సంఘం సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు సి.ముక్కన్న అధ్యక్షత వహించారు. సి.గురు శేఖర్, వృత్తిదారుల సంఘం సీనియర్ నాయకులు జి.రామకృష్ణ హాజరై మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సామాజిక దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసుల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రజకులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని కోరారు. రజక వృత్తిదారులు, రజక, ఉద్యోగ, కార్మిక, అపార్ట్‌మెంట్ వాచ్‌మేన్-కమ్ -ఇస్త్రీదారులందరూ ఐక్యంగా కృషి చేయడం ద్వారానే సాధ్యమని తెలిపారు. రజక వృత్తిదారుల సంఘం రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో రజకులు శ్రమకు తగిన వేతనాలు అడిగిన సందర్భంగా గ్రామాల్లోని అగ్రవర్ణ పెత్తందారుల నుంచి సాంఘిక గ్రామ బహిష్కరణలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో రజకులకు జీవనోపాధి లేక పట్టణ ప్రాంతాల్లో అపార్ట్‌మెంట్ వాచ్‌మేన్ కమ్ ఇస్త్రీదారులుగా జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. అపార్ట్‌మెంట్ యాజమాన్యాల నుంచి అక్రమ కేసులు, దాడులు, దౌర్జన్యాలతో పాటు రజక మహిళలపై అత్యాచార, హత్యలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో సుదీర్ఘకాలం ఆందోళనలు, పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. ఫలితంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం బీసీ తరగతులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొందని చెప్పారు. 50 ఏళ్లు నిండిన ప్రతి వృత్తిదారునికీ వృద్ధాప్య పింఛను మంజూరు చేస్తామన్నారు. రజక అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్‌కు విధివిధానాలు రూపొందించి, నిధులు మంజూరు చేసి రజకుల అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారని అన్నారు. రజక లాండ్రీ వృత్తికి అవసరమైన విద్యుత్ నెలకు 200 యూనిట్లు ఉచితంగా మంజూరు చేస్తామని హామీఇచ్చారని తెలిపారు. వృత్తి నిర్వహణకు అవసరమైన పనిముట్లు ఆదరణ పథకం ద్వారా మంజూరు చేస్తావ ప్రభుత్వం హామీఇచ్చిందని చెప్పారు. వెంటనే ప్రభుత్వం వాటిని అమలు జరపాలని కోరారు. జిల్లా ట్రెజరర్ సిహెచ్.శ్రీనివాసులు, జిల్లా సహాయ కార్యదర్శి సి.శేషాద్రి, ఉపాధ్యక్షులు సి.రాముడు, సి.జయమ్మ, జిల్లా కమిటీ సభ్యులు సి.ఎల్లయ్య, సి.శేఖర్ బాబు, సి.రమణ, హోళగుంద నాగరాజు, ఆదోని చిదానంద, ఆస్పరి కేశవ్, అగసనూరు బసన్న, సాతనూరు జలాల్, గోరంట్ల, చంద్రప్ప, కోటకొండ చిన్న ఎల్లప్ప, కౌతాళం మహేష్, బస్తిపాడు చంద్రన్న, హుస్సేనాపురం వెంకటేశ్వర్లు, సుబ్బు, రేమట శ్రీనివాసులు, గోనెగండ్ల శివరాముడు, శీను పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జి. రామకృష్ణ

పింఛన్ల పంపిణీలో జిల్లా అగ్రస్థానం

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛన్ల పంపిణీలో కర్నూలు జిల్లా 97.96 శాతంతో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు జిల్లాలో మొత్తం 2 లక్షల 43 వేల 337 పింఛన్లు ఉండగా అందులో 2 లక్షల 38 వేల 372 పింఛన్లను గురువారం పంపిణీ చేశామని తెలిపారు. పెండింగ్ లో ఉన్న 4965 పంఛన్ దారులకు కూడా రేపటి లోపు పంపిణీ పూర్తి చేసి 100 శాతం పురోగతిని సాధించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఉదయం 6 గంటలకు జిల్లా కలెక్టర్ రంజిత్ బాష కల్లూరు మండలంలోని చిన్నటేకూరులో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.

చంద్రబాబును కలిసిన పాలకుర్తి తిక్కారెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

జిల్లాలోని నీటిపారుదల ఎత్తిపోతల ప్రాజెక్టులకై నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి వినతి పత్రం అందజేశారు. శ్రీశైలం పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి ఆయన కలిశారు. తిక్కారెడ్డి మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని ఎత్తిపోతల పథకాలకు సంభందించి నీటిపారుదల శాఖకు నిధులు విడుదల చేసి రైతాంగాన్ని అధుకోవాలని కోరారు. మంత్రాలయం గురురాఘవేంద్ర ఎత్తిపోతల పథకానికి సంభందించిన పరికరాలను కొంతమంది దుండగులు ధ్వంసం చేశారని వాటి మరమ్మతులకు ప్రభుత్వం నుండి తక్షణమే నిధులు విడుదల చేసి సాగునీటిని అందించాలని కోరారు.ఎల్ఎల్‌సి ఆయకట్టుకు నీరందించేందుకు చొరవతీసుకోవాలని, జిల్లాలోని మిగిలిన ఎత్తిపోతల పథకాలన్నింటికి కూడా నిధులు విడుదల చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. కర్నూలు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో పార్టీకి సంబంధించిన విషయాలను కూడా వివరిస్తూ పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుకు మరొక వినతిని అందజేసారు. జిల్లాలోని కర్నూలు, పత్తికొండ, కోడుమూరు ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు నియోజకవర్గాలలో పార్టీకి పనిచేసిన కొంత మంది పదవులను ఆశిస్తున్నారని అలాంటి వారికి తగిన ప్రాధాన్యత కల్పించి నామినేటెడ్ పదవులలో అవకాశం కల్పించి ప్రోత్సాహించాలని వివరించారు.

ముర్రుపాలతో బిడ్డలకు తల్లులకు ఆరోగ్య రక్షణ

కర్నూల్ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

తల్లి తన బిడ్డలకు ముర్రుపాలు పట్టించడం వల్ల బిడ్డలతో పాటు తల్లికి ఆరోగ్య రక్షణ కలుగుతుందని కర్నూల్ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ అన్నారు. అప్పుడే పుట్టిన పిల్లలకు గంటలోపే తల్లిపాలు ఇవ్వాలని తద్వారా బిడ్డలకు మంచి ఆరోగ్య రక్షణ ఏర్పడుతుందన్నారు. తల్లులకు బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా రక్షణ వుంటుందని ఆమె వివరించారు. గురువారం"ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను' పురస్కరించుకొని గవర్నమెంట్ హాస్పిటల్‌లోని మెటర్నటి విభాగంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపల్ హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ తల్లిపాలలో బిడ్డలకు కావలసిన పోషకాలు ఉంటాయన్నారు. 'తల్లిపాలతో బిడ్డలకే కాక తల్లులకు కూడా ఆరోగ్య రక్షణ' అప్పుడు పుట్టిన పిల్లలకు గంట లోప్ తల్లిపాలు ఇవ్వాలని తద్వారా బిడ్డలకు మంచి ఆరోగ్య రక్షణ ఏర్పడుతుందన్నారు. తల్లులకు బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా రక్షణ వుంటుంది వివరించారు. తల్లిపాలులో బిడ్డలకు కావలసిన పోషక విలువలు ఉంటాయని వారి ఆరోగ్య రక్షణకు యాంటీ బాడీస్ కూడా వుంటాయని తల్లులు విధిగా తమ పిల్లలకు ఆరు నెలల కాలం తమ పాలు ఇవ్వడం ద్వారా మంచి ఆరోగ్యకరమైన పిల్లలను ఈ సమాజానికి ఇచ్చిన వారవుతారని, పిల్లలు భవిష్యత్తులో ఆరోగ్యంగా పెరుగుతారని పేర్కొన్నారు. ప్రొఫెసర్ హెచ్ఒడి డాక్టర్ శ్రీలక్ష్మి, ప్రొఫెసర్లు డాక్టర్ సావిత్రి, డాక్టర్ పద్మజ, డాక్టర్ వరలక్ష్మి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉమాదేవి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు మమత,నర్మద, కాలేజ్ ఆఫ్ నర్సింగ్ ట్యూటర్లు, నర్సింగ్ విద్యార్థులు గర్భవతులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ఆ విభాగం లోని టీచింగ్ రూమ్స్, లైబ్రెరీ మెదలగు విభాగాలను పరిశీలించారు. లాప్రోస్కోపిక్ స్టిమ్యులేటర్ మిషన్ ను పరిశీలించి ఎలా ఉపయోగించుకుంటు న్నారని అడిగి తెలుసుకున్నారు.

మాట్లాడుతున్న మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ

ఎస్‌సి వర్గీకరణపై సుప్రీం తీర్పు హర్షణీయం

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

షెడ్యూల్డు కులాల వర్గీకరణకు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని డిసిసి అధ్యక్షుడు కె.బాబురావు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూడా ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉండాలని సూచించారు.

సి బెళగల్ : ఎస్‌సి ఉప కులాల వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు చాలా స్పష్టంగా ఉందని, ఎబిసిడి ల వర్గీకరణను మండలంలోనీ దళిత నాయకులు, ఎంఆర్‌పిఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అంబేద్కర్ సర్కిల్ లో అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం షేకం చేసి పూలమాలలు అర్పించారు.మందకృష్ణ మాదిగ వర్గీకరణ కోసం అహర్నిశలు కృషి చేశారని, 30 ఏళ్ల పోరాటం ఫలించిందని అన్నారు.

వెల్దుర్తి : వెల్దుర్తి పట్టణంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కలిపిస్తూ గురువారం తీర్పు వెలువడించడంతో వెల్దుర్తి మండల ఎంఆర్పిఎస్ జిల్లా నాయకులు బజారు, గిడ్డయ్య ఆధ్వర్యంలో పాత బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి, మందకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసీ బాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ 30 ఏళ్ల ఎంఆర్‌పిఎస్ ఉద్యమంలో మాదిగల అందరిని ఒక తాటిపై నడిపించిన మందకృష్ణకు కతజ్ఞతలు తెలిపారు.

ప్రశాంతంగా స్టాండింగ్
కమిటీ సభ్యుల ఎన్నిక

- **విజయం సాధించిన 7, 10, 12, 31, 40వ వార్డుల కార్పొరేటర్లు**
- **ఓటు హక్కు వినియోగించుకున్న 50 మంది కార్పొరేటర్లు**
- **98.03 శాతం పోలింగ్ నమోదు**
- **తొలిసారి విజయవంతంగా ఎన్నికల నిర్వహణ**
- **సహకరించిన వారందరికీ కమిషనర్ రామలింగేశ్వర్ ధన్యవాదాలు**

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

ఎంతో ఉత్కంఠగా సాగిన కర్నూలు నగరపాలక స్థాయి సంఘం సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. వివాదాలకు ఆస్కారం ఇచ్చే చెల్లని ఓట్లకు తావు లేకుండా ఎన్నికలకు ఒకరోజు ముందు కార్పొరేటర్లకు కమిషనర్ పివి.రామలింగేశ్వర్ ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫలితంగా ఒక్క ఓటు కూడా వృథా కాలేదు. ఐదు స్థానాలకు గాను 10 మంది పోటీ చేశారు. గురువారం ఉదయం 11 గంటలకు మొదలైన పోలింగ్ మధ్యాహ్నం 12.30 గంటలకు ముగిసింది. 98.03 శాతం పోలింగ్ నమోదయింది. 51 మందికి గాను 50 మంది కార్పొరేటర్లు ఓటుహక్కును వినియోగించుకున్నారు. 27వ కార్పొరేటర్ పల్లె శారద విదేశాల్లో ఉండడం కారణంగా ఓటు వేయలేకపోయారు.

మొట్టమొదటిసారి నిర్వహించిన ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి పొరపాట్లు, వివాదాలు, అవాంఛనీయ సంఘటనలకు చోటు లేకుండా విజయవంతంగా ముగిశాయి. సహకరించిన పాలకవర్గ సభ్యులకు, పోలీసు సిబ్బందికి, ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అధికారులు, సిబ్బందికి కమిషనర్ పివి.రామలింగేశ్వర్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గెలుపొందిన అభ్యర్థులు రానున్న ఏడాది పాటు స్టాండింగ్ కమిటీ సభ్యులుగా ఉండనున్నారు. నగరపాలక సాధారణ నిధులకు సంబంధించి రూ.10 నుంచి రూ.50 లక్షల అభివృద్ధి పనులకు వీరి ఆమోదం తప్పనిసరి. గత మూడేళ్లుగా ఈ ఎన్నికలు ఏకగ్రీవం జరిగాయి. తొలిసారి ఈ ఏడాది ఎన్నికలు జరుగుతుండడంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. దీంతో గురువారం ఉత్కంఠకు తెరపడింది.

గెలుపొందిన అభ్యర్థులు - పోలైన ఓట్లు

- ఎం.విక్రం సింహారెడ్డి (40వ వార్డు) - 31 ఓట్లు
- అన్నె పోగు క్రాంతి కుమార్ (12వ వార్డు) - 29 ఓట్లు
- పి.జుబైర్ అహ్మద్ (7వ వార్డు) - 29 ఓట్లు
- మిద్దె చిట్టెమ్మ (31వ వార్డు) - 28 ఓట్లు
- షేక్ యూనుస్ బాష (10వ వార్డు) - 27 ఓట్లు సాధించి గెలుపొందారు.

పోటీ చేసిన ఇతర అభ్యర్థులకు

- జక్కుల రమణమ్మ (24వ వార్డు) - 25 ఓట్లు
- ఎం.విజయ కుమారి (16వ వార్డు) - 24 ఓట్లు
- షేక్ షాజహాన్ పర్వీన్ (3వ వార్డు) - 20 ఓట్లు
- షేక్ నీలోఫర్ (6వ వార్డు) - 19 ఓట్లు
- ఎస్.శివమ్మ (15వ వార్డు) - 18 ఓట్లు వచ్చాయి.

ఈ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థులు ఒక్కరూ గెలుపొందలేదు. టిడిపి ప్రభుత్వంలో పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్న టిజి.భరత్ ఆధ్వర్యంలో పోటీ చేసిన వారు గెలుపొందకపోవడం గమనార్హం.

ఓటు వేస్తున్న మేయర్ రామయ్య, డిప్యూటీ మేయర్ రేణుక

ఉర్దూ వర్సిటీ రిజిస్ట్రార్‌గా లోకనాథ

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ వి.లోకనాథ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈయన ప్రస్తుతం కుప్పంలోని ద్రవిడియన్ యూనివర్సిటీలో బయోటెక్నాలజీ విభాగం ప్రొఫెసర్, డీన్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. అలాగే ద్రవిడియన్ యూనివర్సిటీలో బోర్డు ఆఫ్ స్టడీస్ ఛైర్మన్, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, ఐక్యూఎసి డైరెక్టర్, డీన్ సిడిసి, అకాడమిక్ అఫైర్స్, ప్రిన్సిపల్‌గా పని చేసిన అనుభవం ఉంది. ప్రొఫెసర్ వి.లోకనాథ గతంలో రాయలసీమ యూనివర్సిటీలో జువాలజీ విభాగంలో ప్రొఫెసర్‌గా, సిడిసి డీన్ తదితర హోదాల్లో పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం, యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ తనపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను విజయవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. యూనివర్సిటీ ఇన్‌ఛార్జీ వైస్ ఛాన్సిలర్ ప్రొఫెసర్ పి. షేక్ షా వలీ ఖాన్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఇన్‌ఛార్జీ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.జహనరా, బోధన, బోధనేతర సిబ్బంది కలిసి అభినందనలు తెలియజేశారు.

మానవుని శరీరంలో కళ్లు ప్రధానం

పజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మానవ శరీరంలో కళ్లు ప్రధాన పాత్ర పోషిస్తాయని సుందరయ్య స్ఫూర్తి కేంద్రం నాయకులు ప్రసాద్ శర్మ అన్నారు. గురువారం బిటిఆర్ నగర్‌లో ఆంజనేయ స్వామి గుడి ఎదురుగా సుందరయ్య స్ఫూర్తికేంద్రం, భరతహాస్పిటల్స్ సౌజన్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని క్రాంతి ఎస్ఎల్ఎఫ్ సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ శర్మ వైద్య శిబిరాన్ని ప్రారంభి మాట్లాడారు. కళ్ళు లేని జీవితం అంధకారమని, మరొకరి పై ఆధారపడి జీవించాల్సి వస్తుందన్నారు.. అలా కాకుండా కళ్ళకు వెలుగును ప్రసాదించి మానవ జీవితాన్ని సాఫీగా నడిపే దేవుళ్లే డాక్టర్లని, అలాంటి పుణ్యకార్యంలో భరత్ హాస్పిటల్స్ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం ,వారికి సహకరించే ఎస్ఎల్ఎఫ్ సంఘాల సహకారం అభినందనీయ మన్నారు. సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో ప్రతి రెండు నెలలకోసారి ఇందిరాగాంధీ నగర్ లోని సుందరయ్య భవన్లో షుగరు, బిపి, పక్షవాతం, మూర్ఛ లాంటి జబ్బులకు పరీక్షలు నిర్వహించిరూ రూ.2000 విలువచేసే మాత్రలు కేవలం రూ.200 రెండు నెలలకు సరిపడా ఇస్తున్నామన్నారు. నగరంలోని ప్రజలు ఈ అవకాశాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పై జబ్బులు ఉన్నవారు ఒకరోజు ముందుగా బిపి, షుగర్ పరీక్షలు చేయించుకుని తీసుకొని రావాలన్నారు. ఉచిత వైద్య శిబిరంలో క్రాంతి ఎస్-ఎల్ఎఫ్ రిసోర్స్ పర్సన్ ముంతాజ్, సుందరయ్య అభిమాని వి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ శిబిరంలో భరత్ హాస్పిటల్ సిబ్బంది రవి, తరుణ్, దేవరాజ్‌లు పరీక్షలు నిర్వహించి ఆపరేషన్లు అవసరమైన వారికి భరత హాస్పిటల్‌కు రెఫర్ చేశారు. ఆపరేషన్లు అవసరం అయినవారు ఆధార్‌కార్డు , ఆరోగ్యశ్రీ కార్డువెంట తీసుకుని వస్తే ఉచితంగా ఆపరేషన్లు చేస్తారని తెలిపారు. ఈ శిబిరంలో 75మంది కంటి పరీక్షలు చేయించు కున్నారు.

ఉచిత కంటివైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రసాద్‌శర్మ

ఎస్‌పిని కలిసిన ఎమ్మెల్యే దస్తగిరి

ప్రజాశక్తి- కర్నూలు క్రైమ్

కర్నూలు జిల్లా ఎస్‌పి జి బిందు మాధవ్‌ను కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి గురువారం డిపిఒ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్‌పికి ఆయన పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో కొన్ని కేసుల గురించి ప్రస్తావించారు. నియోజకవర్గంలో దళితులపై దాడులు దౌర్జన్యాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టడంలో ప్రత్యేక చొరవ చూపాలని ఎమ్మెల్యే ఎస్‌పికి విజ్ఞప్తి చేశారు.

ఉదయం నుంచే పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-కోడుమూరు రూరల్: వెంకటగిరి గ్రామంలో సచివాలయ ఉద్యోగులు నేరుగా ఇంటి వద్దకే వచ్చి పింఛన్లను పంపిణీ చేశారు. ఉదయం 6 గంటలకే పింఛన్ కార్యక్రమం ప్రారంభించారు. వార్డుల్లో వారికి కేటాయించిన ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది హుస్సేన్ బాష ,వెంకటేశ్వర్లు, సావిత్రి, సుశీల ,అనిత, రామకృష్ణ ,వీరన్న ,ప్రసాద్ పాల్గొన్నారు.

రైతుల కోసం రూ.5 లక్షలు

- వైసిపి యువ నేత ప్రదీప్ రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

పరిశీలిస్తున్న ప్రదీప్ రెడ్డి, నాయకులు

మండలంలోని మాధవరం గ్రామ సమీపంలో తుంగభద్ర నదీతీరంలో ఉన్న గురు రాఘవేంద్ర స్టేజ్-1 మాధవరం ఎత్తిపోతల పథకంలో ధ్వంసమైన మోటార్ల మరమ్మతులకు రైతుల సంక్షేమం కోసం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తరపున రూ.5 లక్షలు ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, అధికార పార్టీ నాయకులు సిద్ధంగా ఉన్నారా అని వైసిపి యువ నేత వై.ప్రదీప్ రెడ్డి సవాలు విసిరారు. గురువారం ధ్వంసమైన పంప్‌హౌస్‌ను వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఎమ్మెల్యే పిఎ వెంకట్రామిరెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడూ ఇలాంటి దుశ్చర్య జరగలేదని, వైసిపి గ్రూపునకు ఆ నేరం అంటగట్టడం దుర్మార్గమని తెలిపారు. ఇంతటి నీతిమాలిన రాజకీయాలు చేయమని, ఇలాంటి సంఘటనలు కూడా రాజకీయాలకు వాడుకోవడం వారికే చెల్లిందని విమర్శించారు. ఇనుము దొంగలు ఎవరో అందరికీ తెలిసిందేనన్నారు. రైతులకు నష్టం కలిగించే పనులు చేయడం హేయమైన చర్య అన్నారు. ఇలాంటి వారిని చట్టం వదలకుండా ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. మరమ్మతులు వెంటనే చేపట్టాలని ఎమ్మిగనూరులోని ఇఇ భాస్కర్ రెడ్డిని వైసిపి మండల అధ్యక్షులు భీమిరెడ్డి, ఎమ్మెల్యే పిఎ వెంకట్రామిరెడ్డితో కలిసి వినతిపత్రం అందజేశారు. జడ్‌పిటిసి సభ్యులు మజ్జిగ గోవిందమ్మ కుమారుడు రోగప్ప పాల్గొన్నారు.

ఖరీఫ్ పంటల నమోదు తప్పనిసరి : ఎఒ

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో విత్తనం సాగు చేసిన ప్రతి రైతూ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని ఎఒ జయలక్ష్మి సూచించారు. గురువారం చిప్పగిరి రైతు సేవా కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఖరీఫ్‌లో విత్తనం వేసిన రైతులందరూ పట్టాదారు పాసుపుస్తకం, వన్ బి అడంగల్, ఆధార్ కార్డు, ఆధార్‌కు లింకప్ అయిన బ్యాంకు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలను రైతు సేవా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్‌కు అందజేసి పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. అగ్రికల్చర్ అసిస్టెంట్లు రంగస్వామి, ప్రతాప్ నాయుడు, వంశీ కృష్ణ పాల్గొన్నారు.

టెంకాయల వేలం రూ.1.61 లక్షలు

ప్రజాశక్తి - ఆస్పరి

మండలంలోని తంగరడోణ గ్రామంలో వెలసిన శ్రీచింతలముని, నల్లారెడ్డి స్వాముల వారి దశమి ఉత్సవాల సందర్భంగా చేపట్టిన వేలంలో రూ.1.61 లక్షలకు పాడి దక్కించుకున్నారు. ఈనెల 14, 15న ఉత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా టెంకాయల వేలం చేపట్టినట్లు ఆలయ ధర్మకర్త పార్వతి తెలిపారు. గురువారం చింతలముని స్వామి దేవాలయం ఆవరణలో నిర్వహించిన వేలం పాటలో ఇద్దరు పాటదారులు పాల్గొనగా ఆదోనికి చెందిన తహేర్ బాషా రూ.1.61 లక్షలకు పాట పాడి దక్కించుకున్నారన్నారు. గ్రామ పెద్దలు సీతారామి రెడ్డి, మాజీ సర్పంచి గోపాల్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు వెంకన్న, ఎంపిటిసి నరసన్న, పులికొండ, రంగన్న, మాబు, కృష్ణమూర్తి, రంగారెడ్డి, దస్తగిరి, తిక్కయ్య, శివప్ప, రంగముని, రాముడు, నల్లారెడ్డి, వెంకట రామి రెడ్డి, శేషప్ప, నల్లన్న, ఈశ్వరప్ప పాల్గొన్నారు.

మల్టీ విలేజ్ స్కీం పనులు ప్రారంభం

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్టు వద్ద మల్టీ విలేజ్ స్కీం పనులను ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గురువారం టిడిపి నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రూ.19.5 కోట్లతో గాజులదిన్నెతో పాటు మండలంలోని 14 గ్రామాలకు తాగునీరందించే మల్టీ విలేజ్ స్కీం పనులకు భూమి పూజ చేశామన్నారు. ఈ పని కాలవ్యవధి ఏడాదిన్నర కాగా, ఇప్పటికే మూడు నెలలు గడిచిపోయిందని తెలిపారు. రానున్న సంవత్సర కాలంలో ఈ పనులను పూర్తిచేసేలా తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. టిడిపి కన్వీనర్ నజీర్ సాహెబ్, నాయకులు ఎన్‌వి.రామాంజనేయులు, బేతాళ బడేసా, తిరుపతయ్య నాయుడు, శ్రీధర్ నాయుడు, అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, గాజులదిన్నె ప్రభాకర్, చంద్ర, మదీనా, నూర్ అహ్మద్, ఫక్రుద్దీన్, జనసేన బాష, బిజెపి నాయకులు గద్వాల రవికుమార్ పాల్గొన్నారు.

అవ్వతాతల ఆనందమే లక్ష్యం

- ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయినా ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అవ్వతాతల ఆనందమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పింఛన్లు పంపిణీ చేపట్టారని ఎమ్మెల్యే బీవీ.జయ నాగేశ్వర రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని 7, 11, 15వ వార్డుల కౌన్సిలర్లు ఇస్సాక్, అమానుల్లా, వార్డు ఇన్‌ఛార్జి సూరి, గట్టు రఫీక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బీవీ నేతృత్వంలో ఇంటింటికీ వెళ్లి

ఎమ్మిగనూరులో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బీవీ

పింఛన్ల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందన్నారు. కెఎమ్‌డి.ఫారుక్, కొండాపూర్ యాహిమా, కొండాపూర్ సుహైలా, సోను, కొండాపూర్ రుఖేబ్, అబ్దుల్ ముల్లా, ఫయాజ్, పవర్ బాషా, ముస్తక్, సమీ, బాలచంద్ర, రాజు, గోవింద రాజులు, చాంద్ పాల్గొన్నారు. **మంత్రాలయం**లో టిడిపి మండల అధ్యక్షులు పన్నగ వెంకటేష్ స్వామితో కలిసి టిడిపి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి కుమారుడు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసే పార్టీ టిడిపి అని తెలిపారు. క్లస్టర్ ఇన్‌ఛార్జీ ఎల్లారెడ్డి,

ఆదోనిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఉమాపతి నాయుడు

తెలుగు యువత జిల్లా మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, వట్టెప్ప గారి చిన్న సుంకప్ప, వట్టెప్ప గారి నరసింహ, హండే హనుమంతు, చిన్న భీమా, గనేకంటి రామకృష్ణ, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి యోబు పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** మండలంలోని పెద్దహరివాణం గ్రామంలో తెలుగు రైతు కర్నూలు పార్లమెంటరీ అధ్యక్షులు ఆదిశేషిరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు బసవరాజ్ పింఛన్లను పంపిణీ చేశారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు ఇవ్వడం గొప్ప వరమని తెలిపారు. గ్రామ సీనియర్ నాయకులు అయ్యన్న, నాగరాజ్, సిద్ధు, సచివాలయం సిబ్బంది బాబు పాల్గొన్నారు. అలాగే మండిగిరి, 19వ వార్డు ఆర్‌టిసి కాలనీలో పింఛన్లను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. **ఆదోని**లోని ఆర్‌టిసి కాలనీ, శివశంకర్ నగర్ కాలనీలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ దేవేంద్రప్ప, ఎల్‌ఎల్‌సి మాజీ ఛైర్మన్ రామ స్వామి,

మంత్రాలయంలో పింఛను పంపిణీ చేస్తున్న నాయకులు

బాబు నాయుడు, శ్రీనివాస్ ఆచారి, శ్రీనివాస్ చౌదరి, ఈరన్న, చాంద్, రవి పాల్గొన్నారు. **గోనెగండ్ల**తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో పింఛన్లు పంపిణీ చేశారు. గోనెగండ్లలో పింఛను పంపిణీలో మండల ప్రత్యేకాధికారిణి పిఎల్.వరలక్ష్మి పాల్గొనడంతో పాటు మండలంలో పింఛన్ల పంపిణీని పర్యవేక్షించారు. ఎడిఎ మహ్మద్ ఖాద్రీ, పంచాయతీ కార్యదర్శి సతీష్, డిజిటల్ అసిస్టెంట్ జ్యోతి పాల్గొన్నారు.

రాబోయే రోజుల్లో బలమైన శక్తిగా సమతా సైనిక్ దళ్

- సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రంగయ్య

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

నూతన జిల్లా కార్యవర్గంతో రంగయ్య, నాయకులు

రాబోయే రోజుల్లో బలమైన శక్తిగా సమతా సైనిక్ దళ్ ఆవిర్భవిస్తుందని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సి.రంగయ్య పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని కుర్ణి కల్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. జిల్లా నూతన కమిటీని రాయలసీమ జిల్లాల నాయకులు మల్లేష్ పరమేష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడారు. సైనిక్ దళ్‌లో పని చేసే ప్రతి సైనికునికీ క్రమశిక్షణ అవసరమని తెలిపారు. త్వరలో నియోజకవర్గ, మండల కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

జిల్లా నూతన కమిటీ ఎంపిగా : జిల్లా అధ్యక్షులుగా పార్లపల్లి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శులుగా ఎరుకుల వీరేష్, బోయ గంగన్న, జిల్లా యూత్ వింగ్ అధ్యక్షులుగా నల్లన్న, యూత్ వింగ్ కార్యదర్శులుగా బలరాం రాముడు, జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీగా పింజరి మస్తాన్, లక్ష్మీనారాయణ, జిల్లా అధికార ప్రతినిధిగా మాల సంజీవ్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్‌గా మాల రామాంజనేయులు, ట్రెజరర్‌గా వెముగోడు మధు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా రమేష్, జిల్లా యూత్ వింగ్ అధికార ప్రతినిధిగా మహేష్ ఎన్నికయ్యారు.

ప్రతిభ హైస్కూల్ ఆధ్వర్యంలో

ప్రత్యేక ప్రార్థనలు.. పూజలు

ప్రజాశక్తి - కౌతాళం

ప్రార్థనలు నిర్వహిస్తున్న యాజమాన్యం

కౌతాళంలో గురువారం ప్రతిభ హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీగా వెళ్లి సిఎస్ఐ చర్చిలో పాస్టర్ ఇమ్మానుయేల్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అక్కడ నుంచి శివాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీజగద్గురు ఖాదర్ లింగస్వామి దర్గాకు వెళ్లి ప్రత్యేక ఫాతేహాలు చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సయ్యద్ దూద్ బాష మాట్లాడారు. దాదాపు ఆషాడ మాసం మొత్తం సరయిన వర్షాల్లేక పంటలు కళ్లెదుటే ఎండిపోతుంటే రైతుల బాధ వర్ణణాతీతమని తెలిపారు. మండలంలో మొత్తం రైతులు వ్యవసాయం మీదే ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పారు. రైతులు, రైతు కూలీలు క్షేమంగా ఉంటేనే ప్రతి ఒక్కరూ క్షేమంగా ఉంటారని తెలిపారు. పాఠశాల ఇన్‌ఛార్జీ రాజు, జయలక్ష్మి, ఉపాధ్యాయులు రామలక్ష్మి, శిరీష, ముంతాజ్, ఈరన్న, సునీల్, వ్యాయామ ఉపాధ్యాయులు శివశంకర్, సూపర్‌వైజర్ నాగరాజు పాల్గొన్నారు.

ఎన్‌డిఎ ప్రభుత్వంతో రాష్ట్రం అభివృద్ధి

- జనసేన ఆలూరు ఇన్‌ఛార్జీ వెంకప్ప

ప్రజాశక్తి - దేవనకొండ

ఎన్‌డిఎ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని జనసేన ఆలూరు ఇన్‌ఛార్జీ తెర్నేకల్లు వెంకప్ప తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని, పేరు కూడా చెప్పలేని దౌర్భాగ్య పరిస్థితి ఉండేదని తెలిపారు. అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తుందని చెప్పారు. ప్రజలపై ఆర్థిక భారం వేయకుండా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందన్నారు. సంపదను సృష్టించి హామీలను ఒక్కొక్కటి నెరవేర్చేందుకు సమయం పడుతుందని చెప్పారు. ప్రజల ప్రాథమిక అవసరాలను గుర్తించి వారి అభివృద్ధికి బాటలు వేయనున్నట్లు తెలిపారు. నిత్యావసర సరుకుల ధరలను అదుపులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. గత వైసిపి ప్రభుత్వంలో సంక్షేమ పథకాలకు సొంత పేర్లు పెట్టుకున్నారని, ప్రస్తుత ప్రభుత్వం స్వాతంత్ర్యదాయకులైన మహనీయుల పేర్లు పెడుతోందని తెలిపారు. విద్య కానుకకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కానుక, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, అబ్దుల్ కలాం ప్రతిభ పురస్కారాలు వంటి పేర్లు పెట్టినట్లు చెప్పారు. ఆలూరు నియోజక వర్గంలోని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు బడ్జెట్ నివేదికలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు సమర్పించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో తాగునీటి, రోడ్ల సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పనకు తనవంతు కృషి చేస్తానన్నారు.

'ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు హర్షణీయం'

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్లలో ఎబిసిడి వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ సుప్రీంకోర్టు తీర్పు వెలువరించడం పట్ల టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన తన స్వగృహంలో మాట్లాడారు. మాదిగలు, ఇతర ఉపకులాల సుదీర్ఘ పోరాటం ఫలించిందని తెలిపారు. రోజా ఉద్యమ నేత ఉసేని పాల్గొన్నారు. **మంత్రాలయం**లో బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు ఎం.కళ్యాణ్, ఏసు, ప్రభుదాస్, సల్మాన్, దానియేలు, వీరేష్, శాంతి రాజు, ప్రేమకుమార్ పాల్గొన్నారు. అలాగే ఫోరం ఫర్ ఆర్‌టిఐ కర్నూలు జిల్లా లీగల్ సెల్ కన్వీనర్, న్యాయవాది విజయ్ కుమార్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు సహకరించిన ఎన్‌డిఎ ప్రభుత్వానికి మాదిగలు రుణపడి ఉంటారని చెప్పారు. టిడిపి ఇన్‌ఛార్జీ రాఘవేంద్ర రెడ్డికి, టిడిపి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. **చిప్పగిరి**లో సర్పంచ్ దానప్ప గోవిందరాజులు, ఎస్సీ మండల నాయకులు నెక్కెళప్ప మాట్లాడారు. **హోళగుంద**లో దళిత సంఘం నాయకులు చిన్నహ్యాట శేషగిరి, చిదానంద, సిహెచ్.నాగరాజు, దుర్గాప్రసాద్ మాట్లాడారు. దళిత సంఘం నాయకులు నాగరాజు, బసవరాజు, ఆంజనేయ, బసప్ప, నాగేంద్ర, ఎల్లారి చిదానంద, అరుణ్, వల్లి ఈరన్న పాల్గొన్నారు. **ఆదోని** పట్టణంలోని మీసా కూడలి నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా చేరుకొని నివాళులర్పించారు. ఎంఆర్‌పిఎస్ నాయకులు బండారి హనుమంతు, గిడ్డయ్య మాదిగ మాట్లాడారు. అమలాతన్, మహాదేవప్ప, ప్రేమకుమార్, రాజు, నరసింహులు, రామన్న, శివప్ప, మాల ఉన్నారు.

హోమియోపతి పీజీ పరీక్షల్లో 'కావ్యశ్రీ' సత్తా

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఇటీవల జరిగిన ఆల్ ఇండియా పీజీ ఆయుష్ హోమియోపతి పీజీ పరీక్షల్లో పట్టణానికి చెందిన సత్య కావ్యశ్రీ సత్తా చాటడంతో తల్లిదండ్రులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని హెచ్‌బిఎస్ కాలనీలో గల విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అభినందన సభ ఏర్పాటు చేశారు. హోమియోపతి పీజీ పరీక్షల్లో సత్తా చాటి ఆల్ ఇండియా స్థాయిలో 119వ ర్యాంకును సాధించి ఏపి స్టేట్‌లో టాపర్‌గా నిలవడంతో కావ్యశ్రీని తల్లిదండ్రులు మోహన్, ఉషారాణితోపాటు కుటుంబ సభ్యులు అభినందించారు. కావ్యశ్రీ పది, ఇంటర్‌లో టాపర్‌గా నిలిచారని తెలిపారు. నీట్ ద్వారా బయర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ విభాగంలో శంషాబాద్ జిమ్స్ యూనివర్సిటీలో టాపర్‌గా నిలిచారని చెప్పారు. కుటుంబ సభ్యులు సూర్యబాబు, రాధ పాల్గొన్నారు.

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS 0/0 DISTRICT REGISTRAR), AT KURNOOL ARBITATION CLAIM PETITION NO. 204/2021

BETWEEN:
M/S Shriram Chits' India (P) Ltd, Yemmiganur, Represented by its Manager. Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

K.Sadik and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 2 గురికి కోర్టు నోటీసు

1. K.Sadik, S/o, K.Niranjan, Muslim,aged about35years, H.No: 12453, Kabarasthan Street, Yemmiganur(m) ,Kurnóol(dt).
2.K.Maha Basha,S/oK.Basha, Muslim, aged about 62 years, H.No:07, Aswini Apartments, DTDC, Behind Sarathi Studies, Yellareddy guda, Khairatabad, Srinagar Colony, Hyderabad.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.76,479/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 2 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరు కాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS 0/0 DISTRICT REGISTRAR), AT KURNOOL ARBITATION CLAIM PETITION NO. 219/2021

BETWEEN:
M/S Shriram Chits' India (P) Ltd, Yemmiganur, Represented by its Manager. Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

K.Dharma Reddy and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 2 గురికి కోర్టు నోటీసు

1. K.Dharma Reddy, S/o K.Obul Reddy, Hindu, aged about 40 years, H.No:6-43,Kalugotla(V), Yemmiganur(M), Kurnool(D).
2. M.SatyaBhupal Reddy, S/o M.Venkateswara Reddy, Hindu, aged about 53 years, W/as, Driver, APSRTC, Kurnool-I, Kurnool(D). H.No:51/15/A/18/5/G, Rajeev Nagar, Kallur, Kurnool.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.30,462/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 2 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS 0/0 DISTRICT REGISTRAR), AT KURNOOL ARBITATION CLAIM PETITION NO. 212/2021

BETWEEN:
M/S Shriram Chits' India (P) Ltd, Yemmiganur, Represented by its Manager. Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

G.Hanumanthu and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 3 గురికి కోర్టు నోటీసు

1.G.Hanumanthu, S/o Kotrappa, Hindu, aged about 43 years, H.No: 1/2815/6, Venkatapuram(V), Yemmiganur,Kurnool.
2.C.Shiva Shankar, S/o CH M Venkatanna, Hindu, aged about 52 Years,W/as, Assistant Executive Engineer, Deputy Executive Engineer, PRI, SubDivision, Yemmiganur, Kurnool. HNo:9/1949/1, ShanthiNagar, Yemmiganur.
3. G.Rama Krishna Reddy, S/o G Nagireddy, Hindu ,Aged about 43 years W/as, TSRTC Constable, BHEL Depo, Telangana.H.No:209, Beeramguda, Ameerpet, Medak, Telangana.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.50,003/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 3 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరు కాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS 0/0 DISTRICT REGISTRAR), AT KURNOOL ARBITATION CLAIM PETITION NO. 213/2021

BETWEEN:
M/S Shriram Chits' India (P) Ltd, Yemmiganur, Represented by its Manager. Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

T.Srinivasulu, and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 3 గురికి కోర్టు నోటీసు

1. T.Srinivasulu, S/o T Giddaiah, Hindu, ged about 54 years, H.No: 5/1787, Lakshmi peta,Yemmiganur, Kurnool.
2. T.SanjeevaKumar,S/o T.Giddaiah, Hindu, aged about 44 years, W/as, Junior Telecom Officer (Regular), Sub division Engineer(Groups), BSNL,Adoni, Kurnool. H.No:NIG-158,AP Housing Board Colony, Adoni.
3. P Raju, S/o Ramudu, Hindu ,Aged about 41 years H.No:1/1333/3, HBS Colony, Yemiganur,Kurnool(D).

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.57,518/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 3 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరు కాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS 0/0 DISTRICT REGISTRAR), AT KURNOOL ARBITATION CLAIM PETITION NO. 210/2021

BETWEEN:
M/S Shriram Chits' India (P) Ltd, Yemmiganur, Represented by its Manager. Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

G.Mahammed Saleem and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 3 గురికి కోర్టు నోటీసు

1. G.Mahammed Saleem S/o, G.Ismail, Muslim,aged about 54years, H.No:18-477, Court Road, Yemmiganur, Kurnool.
2. B.Abdul Khaleel,S/oB. Bade Saheb, Muslim, aged about 58 years, W/as-Telecom Technician, BSNL Office, Yemmeganur, Kurnool.H.No:18-609, Quibla Colony, Yemmiganur.
3. P C.Jabbar, S/o P.Yerranna, Hindu ,,Aged about 58 years, W/as- Telecom Technician, BS NL Office, Yemmeganur, Kurnool. H.No:18-612, Quibla Colony, Yemmiganur.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.1,08,380/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 3 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరు కాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS 0/0 DISTRICT REGISTRAR), AT KURNOOL ARBITATION CLAIM PETITION NO. 221/2021

BETWEEN:
M/S Shriram Chits' India (P) Ltd, Yemmiganur, Represented by its Manager. Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

E.Rangaswamy Goud and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 2 గురికి కోర్టు నోటీసు

1. E.Rangaswamy Goud, S/o, E. Muniswamy Goud, Hindu, aged about 41 years, R/o H.No:9-1007, NTR Colony, Yemmiganur (M), Kurnool(Dt).
2. E.Eranna Goud, S/o E.Maheshwar Goud, Hindu, aged about 40 years, W/as- Police Constable 2" Battalion, AP Special police, Kurnool. H.No:9-919, NTR Colony, Yemmiganur (M) , Kurnool(Dt).

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.26,798/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 2 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరు కాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS 0/0 DISTRICT REGISTRAR), AT KURNOOL ARBITATION CLAIM PETITION NO.205/2021

BETWEEN:
M/S Shriram Chits' India (P) Ltd, Yemmiganur, Represented by its Manager. Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

D.Parvathamma and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 5 గురికి కోర్టు నోటీసు

1. D.Parvathamma, W/o, D.Raju, Hindu, aged about 49 years, R/oH.No: 2-62, Vemagudu (V), Gonegandla(M), Kurnool.
2.B.Sunkanna, S/o B.Peddaiah, Hindu, aged about 56 years, w/as, Driver, APSRTC, Yemmiganur(M), Kurnool.H.No:4443, BCColony, Kyurupalla (V), Aspari (M), Kurnool(Dt).
3.B.MuniSwamy, S/o B.Vallanna, Hindu,aged about 57years, W/as, Driver, APSRTC, Yemmiganur(M), Kurnool.H.No:1-7-28-2, SC Colony, Srinavasa Takies, Kodumur(V), Kurnool(Dt).
4.M.Marenna,S/o M.Thimmanna, Hindu,Aged about48years, W/as, Conductor,APSRTC, Yemmiganur (M), Kurnool.H.No:1-68, Kambadahal (V), Kurnool.
5.D.Raju, S/o D.Somanna(Late), Hindu, aged about 55 years, HNo:262, Vemugudua(M), Kurnool.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.1,37,442/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 5 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరు కాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

IN THE COURT OF THE MACT CUM - PRINCIPAL DISTRICT JUDGE MALAKJGIRI MEDCHAL DISTRICT AT :: MALKAJGIRI MVOP. NO. 236 OF 2022

BETWEEN:
Jujare Sanjay S/o. Jujare Naga Raju, Aged about 19 years, Occ: Tutor cum Student, R/o. H. No. 2-49, Bharpet. Aadoni, Andhra Pradesh. Prasently Residing at: H. No.11-127/1/A, Srinagar, Uppal, Ranga Reddy District. ... PETITIONER

AND

1. Pedda Nagaraju, S/o. Pedda Eranna, Aged about Major, Occ: Driver of the crime vehicle. R/o. Dandugari village, Aadoni Mandal, Kurnool District, A.P. State. 501 301.
2. Bandari Mareppa S/o. Pedda Mukkanna, Aged about Major, Occ: Owner of the crime vehicle, AP-39-AJ-7426. R/o. H. No. 3-1-101-1, Dandugari village, Aadoni Mandal, Kurnool District, A.P. State. 501 301 ... RESPONDENTS

NOTICE

Please take notice that in the above matter the Petitioner had filed case against you (Respondent No.1 and Respondent No.2) for compensation for Rs.10,00,000/- and the same is posted for your appearance on 09-08-2024. You are advised to appear on 09-08-2024 at 10.30 A.M. before the said court either in person or through an Advocate failing which, the case will be decided Ex- party.

(BY THE ORDER OF THE COURT)

J. THIRUPATHI REDDY
Advocate
H.NO 1-9-260, Opp. Govt. Primary School Kushaiguda Bus stop, Hyderabad-62.
Cell : 9866 53 8586

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS 0/0 DISTRICT REGISTRAR), AT KURNOOL ARBITATION CLAIM PETITION NO. 199/2021

BETWEEN:
M/S Shriram Chits' India (P) Ltd, Yemmiganur, Represented by its Manager. Legal and power of Attorney Holder. ... DISPUTANT

-Vs-

A.Sarojamma and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 3 గురికి కోర్టు నోటీసు

1. A.Sarojamma, W/o, A.GovindaRajulu, Hindu, aged about 43 years, H.No: 1-3645-1, Shiva circle, Yemmiganur(M), Kurnool (Dt).
2. A.GovindaRajulu,S/o A.Venkoba, Hindu, aged about 48 years, W/as- Police Constable,Armed Reserve Police, IDNO:2863, Kurnool.H.No: 1-3645-1, Shiva Circle, Yemmiganur(M), Kurnool(Dt).
3. U.Urukundu, S/o U.Eranna, Hindu, Aged about 46 years W/as Constable(Spf), Special Protection Force,Airpot, Kadappa. H.No:1/994, Indira Nagar, Yemmiganur.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.14,321/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 3 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS 0/0 DISTRICT REGISTRAR), AT KURNOOL ARBITATION CLAIM PETITION NO. 211/2021

BETWEEN:
M/S Shriram Chits' India (P) Ltd, Yemmiganur, Represented by its Manager. Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

S.Rahimunnisa and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 4 గురికి కోర్టు నోటీసు

1. S.Rahimunnisa, W/o,S.Rahamathula, Muslim,aged about 50 years, H.No:1-8/3, Opp High School, Gonegandla (M), Kurnool.
2. S.Rahamathulla,S/o S. KhasimSaheb, Hindu, aged about 57 years, W/as-PSHM, MPPSchool, Neruduppala(V), Gonegandla (M), Kurnool. H.No: 1-8/3, Opp High School, Gonegandla (M), Kurnool.
3.S.Khaja Banda, S/o MabuSaheb, Muslim, Aged about 44 years, W/as LPT, MPUP School, Ibrahimpuram(V), Nandavaram(M), Kurnool. H.No:2-193, H. Kairavadi(V), Gonegandla (M), Kurnool.
4. V.Ramudu,S/o VC.Rangaswamy, Hindu Aged about 57 Years, W/as PSHM, MPP School, Siraladoddi(V), Yemmiganur(M), Kurnool. H.No: 2-360/1, Bc Colony, Gonegandla, Kurnool.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.32,833/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 4 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరు కాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS (0/0 DISTRICT REGISTRAR), AT KURNOOL ARBITATION CLAIM PETITION NO. 200/2021

BETWEEN:
M/S Shriram Chits' India (P) Ltd, Yemmiganur, Represented by its Manager. Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

E.MaheshGoud and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 4 గురికి కోర్టు నోటీసు

1. E.MaheshGoud, S/o,E. LachaGoud, Hindu, aged about 27 years, H.No:5-34,Kalugotla (P), Yemmiganur(M), Kurnool(Dt).
2.K.Kishore Kumar, S/o K.Sudharshan Rao, Hindu, aged about 42 Years W/as- S G T,M P PSchool Mb Area,Yemmiganur(M), Kurnool(Dt). H.No:1-3526, Pampanna Colony, Yemmiganur.
3. B.Nalla Reddy Swamy, S/o B.Veeranna, Hindu, Aged about 46 years, W/as, SGT, MPUP School, Iranbandal(V), Devanakonda (M), Kurnool(Dt). H.No:2/333/3, Shivalayam Street, Gonegandla (V), Kurnool.
4. M.Maheshwari, W/o G.Eranna, Hindu, aged about 30 years, W/as SGT, M PP School, Doddi(V), Kosigi(M), Kurnool, H.No:9/167,Soganur Road, Yemmiganur.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.5,86,831/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 4 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరుకాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపుకొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS 0/0 DISTRICT REGISTRAR), AT KURNOOL ARBITATION CLAIM PETITION NO. 176/2023

BETWEEN:
M/S Shriram Chits' India (P) Ltd, Adoni, Represented by its Manager. Legal and power of Attorney Holder. ... DISPUTANT

-Vs-

B.laksmaiah and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 3 గురికి కోర్టు నోటీసు

1. B.laksmaiah S/o BoyaBangaraiah. Hindu, Aged about 36 Years, W/as-Constable Spl Protection Force. IdNo-2581021,Airport, Kadappa. H.No:3/76, Ganekal (V), Kuppagal (P), Adoni (M), Kurnool(Dt).
2. MahaboobBashashaik S/o Shaik Mohammed Ismail, Muslim, Aged About 37 Years, W/as- Constable (Spf) ,A. P.S.P.F, Id No-2581848, Airport Kadappa, H.No: 13/227, Kondapeta, Banaganapalle (V), Kurnool.
3. BrahmaiahRajavarapu S/o R.Gurunadhan, Hindu, Aged about 36 Years, W/as- Constable (Spf), A.P.S.P.F,Id No-2581847, Airport, Kadappa, H.No: 8/100, Near LIC Office, Banaganapalle (V), Kurnool.

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.6,478/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 3 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరు కాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL

BEFORE THE HOUNOURABLE DEPUTY REGISTRAR OF CHITS 0/0 DISTRICT REGISTRAR), AT KURNOOL ARBITATION CLAIM PETITION NO. 237/2022

BETWEEN:
M/S Shriram Chits' India (P) Ltd, Adoni, Represented by its Manager. Legal and power of Attorney Holder. ...DISPUTANT

-Vs-

M.Vinith and others. ...OPPONENTS

అపోనెంట్స్ 1 నుండి 4 గురికి కోర్టు నోటీసు

1. M.Vinith S/o M.Samuel, Hindu, Aged about 29 Years, H.No:21/2/C, Opp D.S.P. Bungle, E.S.I. Hospital Road, Adoni, Kurnool(Dt).
2.P.Haveela James W/o M.Samuel, Hindu, Aged about 56 Years, W/as-Staff Nurse, E.S.I. Disoensary(East), Adoni(M), Kurnool(Dt). H.No: 21/2/C, OppD.S.P.Bungle, E.S.I. Hospital Road, Adoni, Kurnool(Dt).
3. N.Satish Kumar S/o N.Thirupalu, Hindu, Aged about 32 Years, W/as-Junior Assistant, E.S.I. Disoensary (East), Adoni(M), Kurnool(Dt). H.No: LIG-247, APHB Colony, Adoni.
4.M.Samuel S/o M.Prakash Rao, Hindu, Aged about 54 Years, W/as-Tyre Mechanic, A.P.S.R.T.C., Aaoni(M), Kurnool(Dt).H.No: 21/2/C, Opp D.S.P.Bungle, E.S.I. Hospital Road, Adoni, Kurnool(Dt).

పై దావా నందు డిస్‌ప్యూట్ కంపెని వారు వారికి రావలసిన బాకీ మొత్తము రూ.73,653/- అసలు మరియు ఖర్చులు వడ్డీ రాబట్టుకొనుటకు గాను మీపైన దావా దాఖలు చేసినారు. ఇందులో 1 నుండి 4 వరకు అపోనెంట్స్ అయిన మీరు తేది.08-08-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వద్ద హాజరు కాగలరు. మీరుకాని మీ తరపున వకీలు గాని హాజరై మీకు ఏమైన అభ్యంతరములు వున్నచో తెలుపు కొనగలరు. లేనిచో మీకు ఎలాంటి అభ్యంతరములు లేవని మీ పరోక్షమున పైన తెలిపిన దావా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 08-08-2024

BY ORDER OFTHE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR: KURNOOL